
బేగంబజార్‌లో.. కాంగ్రెస్ నాయకుడు బజరంగ్‌గోప్


సుల్తాన్‌షాహిలో.. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త కాకునూరి సూర్యనారాయణమూర్తి


సిద్ధిదాయినీగా లాల్‌దర్వాజా సింహవాహిని అమ్మవారు


మహిషాసుర మర్దినిగా జియాగూడ మహంకాళి


చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న గాజుల అంజయ్య


మహిషాసుర మర్దినిగా మీరాలంమండి అమ్మవారు


ఉప్పగూడలో...


గోల్కొండలో..

మహిషాసురమర్దినిగా..

చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల పరిధిలో అన్ని ప్రాంతాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం అమ్మవార్లకు భక్తులు ప్రత్యేక పూజలు, హోమాలు, కుంకుమార్చలు నిర్వహిస్తున్నారు. 9వ రోజు అమ్మవారిని మహిషాసురమర్దినిగా అలంకరించారు. పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. – చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల బృందం


గుడిమల్కాపూర్‌లో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి


బోయిగూడలో..గంగపుత్ర సంఘం సభ్యులు


చాంద్రాయణగుట్టలోని మల్లికార్జున స్వామి ఆలయంలో..ఆర్డీవో చంద్రకళ


ఇమాంపురాలో.. ఎన్‌బీఎస్ అధ్యక్షుడు మధిర సత్యనారాయణ, మహేందర్


ఫలక్‌నుమా ఆర్టీసీ బస్సు డిపోలో..


ఉస్మాన్‌గంజ్‌లో..రాష్ట్ర మత్స్యశాఖ చైర్మన్ మెట్టు సాయికుమార్


మహారాజ్‌గంజ్‌లో..రాష్ట్ర బజరంగ్‌సేనా అధ్యక్షుడు ఎన్ఆర్.లక్ష్మణ్‌రావు తదితరులు


బజార్‌ఘాట్‌లో.. ఆనంద్‌కుమార్‌గౌడ్


వైష్ణవి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. రాకేష్ తివారి, రావిరాజు, నిర్వాహకులు


హరిబౌలీ మాత్రేశ్వరీ పోచమ్మ, మహంకాళి ఆలయంలో..


అమ్మవారికి పూజలు చేసిన భక్తులు


పూజల్లో టీఎస్ బసవకేంద్రం అధ్యక్షుడు డాక్టర్ నాగనాథ్ మా శెట్టి


లక్ష్మీనగర్‌లో..


వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ మహా పూర్ణాహుతి


పూజల్లో జాంబాగ్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్


గౌలిగూడలో.. బీఆర్ఎస్ నాయకుడు ఆశీష్‌కుమార్‌యాదవ్

జంగమ్మెట్‌లో.. కాంగ్రెస్ నేత పర్వతాల రాజేందర్


మహిషాసురమర్దినిగా చిన్నారి


చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి పల్లకీ సేవ


ఓంకార్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు పంకజ్ షిండే ఆధ్వర్యంలో..


గౌలిపుర మహంకాళి మాతేశ్వరి భారత్ మాత, కోట మైసమ్మ ఆలయంలో ..


గోల్కొండలో దాండియా

సన్మానం


సంపత్‌కుమార్‌ను సన్మానిస్తున్న మహేష్‌బాబు

జియాగూడ: కాంగ్రెస్ పార్టీని పటిష్ట పరచడంతో పాటు ప్రజా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఏఐసీసీ జాతీయ కార్యదర్శి, పార్టీ ఛండీఘర్ ఇన్‌చార్జి డాక్టర్ సంపత్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం జియాగూడ వర్కింగ్ ప్రెసిడెంట్ నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ ముదిరాజ్, సహాయ కార్యదర్శి, సోషల్ వర్కర్ మహేష్‌బాబు కలిసి సన్మానించి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

ఐ.ఎస్. సదన్ ఇన్‌స్పెక్టర్‌గా నాగరాజు



సంతోష్‌నగర్: ఐ.ఎస్. సదన్ ఇన్‌స్పెక్టర్‌గా జి.నాగరాజు శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్క డ పని చేసిన వెంకటరామయ్య బదిలీ కావడంతో ఆయన స్థానంలో చాంద్రాయణగుట్ట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న జి.నాగరాజును ఐ.ఎస్. సదన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా నియమిస్తూ నగర పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో శుక్రవారం నాగరాజు స్టేషన్‌లో పదవీ బాధ్యతలు చేపట్టారు. నాగరాజు గతంలో చాదర్ ఘట్, ఛత్రినాక పోలీస్‌స్టేషన్ల పరిధిలో డీఐగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానన్నారు.

కేంద్రమంత్రికి విజయదశమి శుభాకాంక్షలు



చాంద్రాయణగుట్ట: కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డికి బీజేపీ ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాదరి చంద్రశేఖర్ శుక్రవారం విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్‌తో కలిసి పార్టీ కార్యాలయంలో ఆయనకు పూలబొకే అందజేసి శాలువాతో సన్మానించారు.

పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలి


శాసన సభ స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న శోభాపాండే తదితరులు

గోల్కొండ: పండగ సందర్భాల్లో యువకులు సంయమనం పాటిస్తూ పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ జి.ప్రసాద్‌కుమార్ అన్నారు. గోల్కొండ కోటలో జరిగే దసరా ఉత్సవాల పత్రికను శుక్రవారం కమిటీ సభ్యులు ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుకార్లను నమ్మకుండా క్రమశిక్షణతో పండుగ ఏర్పాట్లు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఆయనను కలిసిన వారిలో ఎస్.రాజువస్తాద్, శోభాపాండే, మజహర్ తదితరులున్నారు.

15న దసరా సమ్మేళనం

చార్మినార్: శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 15న దసరా సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు పాత నగర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ఆకుల శ్రీరాములు తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆహ్వాన పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆకుల శ్రీరాములు మాట్లాడుతూ..హనుమాన్‌నగర్‌లోని ఎస్కేవి బాంకేట్ హాల్‌లో సాయంత్రం 6 గంటలకు దసరా సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ ఆట పాటలు, ఆత్మీయ ఆలింగనాలు, పరస్పరం శుభాకాంక్షలు తెలపడానికి దసరా సమ్మేళనం నిర్వహిస్తున్నామన్నారు. బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, చార్మినార్ జోన్ డిప్యూటీ కమిషనర్ శైలజ పాల్గొననున్నారన్నారు.

వాటర్‌బోర్డు ఉద్యోగులకు అండగా ఎంప్లాయీస్ యూనియన్



అబిడ్స్: వాటర్‌బోర్డు ఉద్యోగులకు ఎంప్లాయీస్ యూనియన్ అండగా ఉండి వారి సంక్షేమానికి, అభివృద్ధికి రౌండ్ ది క్లాక్ పద్ధతిలో పనిచేస్తుందని ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు రాంబాబు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జి.లక్ష్మీనారాయణ, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ షబ్బీర్ పేర్కొన్నారు. వాటర్‌బోర్డు పరిధిలో ఉన్న ఉద్యోగులు, కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. దసరా నవరాత్రుల వేడుకల్లో భాగంగా ఆజాంపురా ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు అంజయ్య, రాజుల ఆధ్వర్యంలో వారిని ఘనంగా సత్కరించారు.

విగ్రహం ధ్వంసం

గన్‌ఫౌండ్రీ: దుర్గామాత విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఘటన బేగంబజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎగ్జిబిషన్ సొసైటీ, సిబ్బంది ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత


కార్యక్రమంలో ఐహెచ్‌ఆర్‌వో చైర్మన్ డాక్టర్ నేమ్‌సింగ్‌ప్రేమి

గోల్కొండ: మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ అంతర్జాతీయ అధ్యక్షుడు డాక్టర్ నేమ్‌సింగ్ ప్రేమి శుక్రవారం టోలిచౌకీ అక్బర్‌పురాలోని తెలంగాణ ఫ్యామిలీ కౌన్సిలింగ్ ఆర్గనైజేషన్ కార్యాలయంలో జరిగిన మానవ హక్కుల పరిరక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవ హక్కుల ఉల్లంఘనపై సమాజంలోని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని అన్నారు. కార్యాలయాలు, గృహ సముదాయాలు తదితర ప్రాంతాల్లో మానవ హక్కుల ఉల్లంఘన యద్దేశ్చగా జరుగుతుందన్నారు. తమ దృష్టికి వచ్చిన మానవ హక్కుల ఉల్లంఘనపై నినదించాల్సిన అవసరం ఉందని అవసరమైతే స్థానికంగా ఉండే మానవ హక్కుల పరిరక్షణ సంఘం వారిని సంప్రదించాలని ఆయన సూచించారు. అనంతరం ఆయన టీఎఫ్‌సీవో పదాధికారులకు ప్రశంసాపత్రాలు, మెమోంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ తెలంగాణ చైర్మన్ మహ్మద్ నజీబ్, జైహింద్‌సింగ్, జగదీష్‌గౌడ్, రాజేందర్‌కుమార్, మహ్మద్ ఇస్మాయిల్, ఆజామ్ అలీ, డాక్టర్ రఫీయుద్దీన్ తదితరులున్నారు.

ఏమేమి పువ్వొప్పనే గౌరమ్మ..

చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల పరిధిలో బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించారు. తీరొక్క పూలను తెచ్చి సుందరంగా పేర్చిన బతుకమ్మల వద్ద మహిళలు సందడి చేశారు. బస్తీలు, కాలనీలు, అపార్ట్‌మెంట్లు, ప్రధాన కూడళ్లో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. చిన్నారులు, మహిళలు సంప్రదాయబద్ధంగా ఆడిపాడి సందడి చేశారు.
– చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల బృందం


ఆర్టీసీ కాలనీ ఉద్యోగుల ఆధ్వర్యంలో..


మహేష్‌నగర్ కాలనీలో..

లంగర్‌హౌస్‌లో..


పురానాపూల్ బతుకమ్మ వేడుకల్లో ఇన్‌స్పెక్టర్ సునిల్, బీఆర్ఎస్ అధ్యక్షులు నరహరిచారి

ఆసిఫ్‌నగర్ శంకర్‌నగర్‌లో..


బతుకమ్మలతో ఈఎన్‌టీ ఆసుపత్రి ఉద్యోగులు, సిబ్బంది

గుడిమల్కాపూర్ సాయిబాబా దుర్గామాత ఆలయం వద్ద ..